క్లుప్తంగా

ల్యాబ్ టెక్నీషియన్స్ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ 2024 క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో సేవలు అందించాలని తనకు శుభాకాంక్షలు చెప్పిన ల్యాబ్ టెక్నీషియన్స్‌కు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి సౌభాగ్యం, కోశాధికారి ఫణికుమార్, ఉపాధ్యక్షుడు నరసింహారావు, సభ్యులు నాగేంద్రబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

'రామజన్మభూమి' ఆహ్వాన పత్రిక వెలంపల్లికి అందజేత



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అయోధ్య రామజన్మభూమిలో రామాలయం ప్రారంభోత్సవానికి పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును ఆహ్వానించారు. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు దంపతులకు ఆహ్వాన పత్రికను తీర్థక్షేత్ర పూజ అక్షింతలు, స్వామి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, జిల్లా హోల్‌సేల్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే మరిన్ని సంక్షేమ పథకాలు



వించిపేట(విజయవాడ పశ్చిమ): రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాల అమలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ షేక్ గౌస్‌మోహిద్దీన్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని సోమవారం వించిపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిజాన్‌బీ, ముత్యాల బాబు, షేక్ గు, బత్తుల సాయి, అస్మా, భవానీ దితరులు పాల్గొన్నారు.

రామునికి వెండి వస్తువుల బహూకరణ



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కొత్తపేట అంగడాల వారి వీధిలోని రామాలయంలో స్వామి వారికి వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొనిజేటి రమేష్ హారతికి వినియోగించే వెండి సామగ్రిని సోమవారం బహూకరించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని అందించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కొనిజేటి అక్షయ్, జీవీ రవికుమార్, కొనిజేటి అఖిల్, పీతా బుజ్జి, అమర్ పాల్గొన్నారు.

ప్రజాసేవలో భాగస్వాములు కావాలి

విజయవాడ కల్చరల్: సాంస్కృతిక సంస్థలు ప్రజాసేవలో భాగస్వాములు కావాలని మురుగా చారిటబుల్ సంస్థ చైర్మన్ ఒమ్మి రమాశంకర్ అన్నారు. చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళావేదికమీద నూతన సంవత్సర వేడుకలు, సినీ సంగీత విభావరి, పేదలకు నిత్యావసరాలు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గాయనీ గాయకులు రామభద్రకుమార్, కృష్ణకుమారి చిత్ర గీతాలను ఆలపించారు.

200 పేద కుటుంబాలకు కూరగాయల పంపిణీ

గుణదల(విజయవాడ తూర్పు): నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్ సీపీ 'తూర్పు' కార్యాలయంలో పేదలకు కూరగాయలు పంపిణీ చేశారు. దేవినేని రాజశేఖర్ నెహ్రూ ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు దేవినేని సుధీర 200 మంది పేద కుటుంబాలకు కూరగాయలు అందజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అందరికీ మేలు జరగాలి



సమష్టి దివ్యపూజా బలిని సమర్పిస్తున్న బిషప్ రాజారావు



ప్రార్థనల్లో విశ్వాసులు

నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో బిషప్ రాజారావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని, భగవంతుడి ఆశీస్సులు లభించాలని విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని వన్‌టౌన్ తారాపేటలో సెయింట్ పీటర్స్ కో-కథెడ్రల్ చర్చి ఆవరణలో సోమవారం జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన నూతన సంవత్సరం సందేశమిస్తూ గతేడాది దేవుడు మనకు ఎన్నెన్నో గొప్ప కార్యాలు చేశారన్నారు. అనంతరం చర్చి ఆవరణలో అత్యంత రమణీయంగా అలంకరించిన పూజా పీఠంపై బిషప్ రాజారావు చర్చి విచారణ కర్తలు ఫాదర్ దామాల విజయకుమార్, ఫాదర్ కామా క్రీస్తురాజు, ఫాదర్ పల్లి అంబేద్కర్ తదితరులు నూతన సంవత్సర 'సమష్టి దివ్యపూజా బలి'ని సమర్పించారు. పూజానంతరం బిషప్ ఇతర గురువులతో కలిసి క్రైస్తవులకు దివ్యసత్ప్రసాదాన్ని అందజేశారు. తొలుత ఫాదర్ దామాల విజయకుమార్ ఆధ్వర్యంలో క్రీస్తు సుత్తిత ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. బిషప్ నూతన సంవత్సర కేక్ కోసి వేడుకలను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో సెయింట్ పీటర్స్ చర్చి ఆవరణకు భక్తులు తరలివచ్చారు.

నగర అభివృద్ధికి పునాదులు కార్పొరేషన్ సిబ్బంది



మేయర్‌ను కలిసిన వీఎంసీ అధికారులు, సిబ్బంది

పటమట(విజయవాడతూర్పు): నగరం అభివృద్ధి చెందాలంటే దానికి మూలకారకులు కార్పొరేషన్ సిబ్బందేనని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో వీఎంసీ అధికారులు, కార్పొరేటర్లు, వీఎంసీ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలంటే దానికి మూల కారణం కార్పొరేషన్ లో పనిచేస్తున్న సిబ్బందేనని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజాశ్రేయస్సుకు పని చేయాలన్నారు. అనంతరం మేయర్.. వీఎంసీ సిబ్బంది తీసుకొచ్చిన కేకును కట్ చేశారు. మేయర్, కమిషనర్‌ను కలిసిన వారిలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్ జనరల్ కె.శకుంతల, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి. సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్‌రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ పి.రత్నావళి, డెప్యూటీ కమిషనర్ రెవెన్యూ డి.వెంకటలక్ష్మి, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సెవెన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్ట్రీయల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.



వెలంపల్లికి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

భవానీపురం(విజయవాడపశ్చిమ): తెల్లరేషన్‌కార్డు దారులకు ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందజేయనున్నట్లు శ్రీభవానీ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యాధరపురంలోని శ్రీభవానీ గ్యాస్ కంపెనీ ఆవరణలో ఆదివారం రాత్రి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి కంపెనీ సిబ్బందికి, డెలివరీ బాయ్స్‌కు నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ మంకేష్ షా, గ్యాస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సీపీ టి.కె.రాణా కేక్ కట్ చేసి పోలీసు అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు వి.అజిత, ఉదయరాణి, మోకా సత్తిబాబు, కె.చక్రవర్తి, ఏడీసీపీలు లక్ష్మీపతి, జి.వి. రమణమూర్తి, బి.ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెలంపల్లికి పలువురు శుభాకాంక్షలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, అనధికారులు, రాజకీయ ప్రముఖులు కార్పొరేటర్లతో పాటుగా వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు ఆయన ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి దంపతులు వెలంపల్లిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెస్ట్ జోన్ ఏసీపీ హనుమంతరావు ఆధ్వర్యంలో జోన్ పరిధిలోని సీఐలు సురేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, కృష్ణ తదితరులు కలిశారు.



కేక్ కట్ చేస్తున్న సీపీ రాణా



గ్యాస్ కంపెనీలో నూతన సంవత్సర వేడుకలు

భక్తజన కోలాహలం

- దుర్గగుడి క్యూలైన్లలో భక్తుల బారులు
- సిఫార్సులకు చెల్లు.. టికెట్లు ఉంటేనే దర్శనం



దుర్గగుడి ఆవరణలో భక్తుల సందడి



క్యూలైన్లలో భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): నూతన సంవత్సర వేళ... ఇంద్రకీలాద్రిపై భక్తజన కోలాహలం కనిపించింది. తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ సాయంత్రం వరకు ఏకరీతిగా కొనసాగింది. క్యూలైన్లు కిటకిటలాడాయి. భక్తుల తాకిడితో సర్వ దర్శనానికి రెండున్నర గంటల సమయం పట్టింది. మరో వైపున బుధవారం నుంచి భవానీ దీక్షవిరమణలు ప్రారంభం కానుండటంతో ఘాట్‌రోడ్డులో క్యూలైన్ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో ఘాట్‌రోడ్డుపైకి ఎటువంటి వాహనాలను అనుమతించలేదు. కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఘాట్‌రోడ్డులో నడుచుకుంటూ కొండపైకి చేరుకున్నారు. మరో వైపున మహా మండపం లిఫ్టు, మెట్ల మార్గం ద్వారానే భక్తులను కొండపైకి అనుమతించారు. రద్దీ నేపథ్యంలో లిఫ్టును సైతం మహా మండపం 5వ అంతస్తు వరకే అనుమతించారు. నూతన సంవత్సరం రోజు విద్యార్థులు భారీగా ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు.

టికెట్ల స్కానింగ్ కట్టుదిట్టం

వీఐపీల పేరిట వచ్చే వారిని టికెట్లు ఉంటేనే క్యూలైన్‌లోకి అనుమతించాలని ఈవో రామారావు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి అదనపు సిబ్బందిని సైతం నియమించారు. దీంతో స్కానింగ్ పాయింట్ వద్దరూ. 500 , రూ. 300 టికెటు క్యూలైన్‌లోకి ప్రవేశించాలంటే టికెట్లు తప్పని సరి అని సిబ్బంది పేర్కొడమే కాకుండా కఠినంగా అమలు చేశారు. దీంతో పలువురు భక్తులు ఆలయ సిబ్బందితో వాదనలకు దిగి ఈవోకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. గతంలో ఎక్కడూ లేని రీతిలో సోమవారం టికెట్ల విక్రయం ద్వారా రూ. 10 లక్షలు పైబడే ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొంటున్నారు. అమ్మవారిని పలువురు న్యాయమూర్తులు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు దర్శించుకున్నారు.

4న దత్తపీఠంలో అనఘాష్టమి వ్రతం

పటమట(విజయవాడతూర్పు): పటమట అవధూత దత్తపీఠంలో ఈ నెల 4న అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్నట్లు జయలక్ష్మి మాతృమండలి కన్వీనర్ స్రవంతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు పటమటలోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో వ్రతం ప్రారంభమవుతుందని తెలిపారు. వ్రతంలో పాల్గొవాలనుకునే వారు 9491636317 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

అలరించిన ఆంధ్రనాట్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో నగరానికి చెందిన శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్య కళాకారులు ప్రదర్శించిన ఆంధ్రనాట్య ప్రదర్శన విశేషంగా అలరించింది. ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై సోమవారం సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం నాట్య ప్రదర్శన జరిగింది. రాయన శ్రీనివాసరావు శిష్యబృందం పలు కీర్తనలకు చక్కటి హావభావాలతో నాట్య ప్రదర్శన ఇచ్చారు. అనంతరం కళాకారులకు అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కొత్తగుళ్లు కోదండ రామాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకారం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని వన్‌టౌన్‌లోని ప్రధాన ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. వన్‌టౌన్‌లో బ్రాహ్మణ వీధిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, పాతబస్తీలోని శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి దేవస్థానం (పాతశివాలయం)లో భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి కనిపించారు. కొత్తగుళ్ల ప్రాంగణంలోని శ్రీ నగరేశ్వరస్వామి సన్నిధిలో భక్తులు పోటెత్తారు. కోదండరామునికి ప్రత్యేక అలంకారం చేశారు. కెనాల్ రోడ్డులోని వినాయకుని దేవస్థానంలో ఉదయం నుంచి రాత్రి వరకూ రద్దీ కొనసాగింది. శ్రీ ప్రార్థనా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీకృష్ణుడు, సంకల్పసిద్ధి హనుమాన్ ఆలయాలు కొత్తపేట సైకం వారివీధిలోద ర్వేశ్వరస్వామి వారి దేవస్థానం, గణపతి రావురోడ్డులోని శ్రీ పండరిసాయి మందిరం భక్తులతో పోటెత్తాయి. శేషయ్యవీధిలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానం, కేటీ రోడ్డులోని గంగానమ్మ దేవస్థానం తదితర ఆలయాలు సైతం భక్తులతో రద్దీ దర్శనమిచ్చాయి.

సమష్టి కృషితో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

కలెక్టర్ ఢిల్లీరావు



కలెక్టరేట్‌లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని అధికారులకు ఆయన సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జేసీ పి.సంపత్ కుమార్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్‌కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో ఎస్‌వీ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారం మరవలేనిదన్నారు. జిల్లాను 'మోడల్'గా తీర్చిదిద్దడంలో సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఆర్డీఓలు పి.సాయిబాబు, కె.మాధవి, జిల్లా అధికారులు డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, సహకార అధికారి సీహెచ్ శైలజ, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ బాషా, సాంఘిక సంక్షేమ అధికారి విజయభారతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పౌర సరఫరాల అధికారి జి.మోహనబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు శుభాకాంక్షలు





కొత్త సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సీపీ టీకే రాణా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

అంతర్జాతీయ క్రీడా వేదికలపై రాణించాలి



క్రీడాకారులను అభినందిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ స్పోర్ట్స్: అంతర్జాతీయ క్రీడా వేదికలపై రాణించి నగర ఖ్యాతిని ఇనుమడింపజేయాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ రోలర్ స్కేటింగ్ పతకాల విజేతలకు సూచించారు. చండీగఢ్‌లో ఇటీవల జరిగిన జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విజయవాడ క్రీడాకారులు బచ్చు వరుణ్‌కృష్ణ, ఎం. సుచిత్ర, పోతల విజయడానియేల్, కొవ్వూరి శాన్విరఫియా, చేబోయిన అభిరామ్, బి.జతిన్‌లను కమిషనర్ తన చాంబర్‌లో సోమవారం అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ, ఏపీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు మాధవీకృష్ణ, కోచ్ దిలీప్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

సమాచార శాఖ అదనపు సంచాలకులు స్వర్ణలత



కేక్ కట్ చేస్తున్న స్వర్ణలత

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసి, సమాచార, పౌర సంబంధాల శాఖకు మరింత వన్నెతెచ్చేలా పని చేయాలని ఆ శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు అదనపు సంచాలకులు స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేశారు. అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక పథకాలు అమలు చేస్తోందన్నారు. 2024లోనూ శాఖ అధికారులు, సిబ్బంది కొత్త ఉత్సాహంతో పనిచేసి డిపార్టుమెంటుకు మంచి పేరు తీసుకురావాలని స్వర్ణలత సూచించారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, పీఆర్వో వీవీ ప్రసాద్, ఏఐఈ వి.వరప్రసాద్, ఏవీఎస్ ఎ.సాయిబాబా, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి భద్రత కల్పించాలి

భవానీపురం(విజయవాడపశ్చిమ): చేతివృత్తుల వారికి వృత్తి భద్రత కల్పించాలని వైఎస్సార్ సీపీ నేత ఆకుల శ్రీనివాసకుమార్ అన్నారు. ఏపీ కార్పెంటర్స్ (వడ్రంగి) అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం శ్రీనివాసకుమార్ ఆవిష్కరించారు. భవానీపురంలోని ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘ సభ్యులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు శివప్రసాద్ చారి, కార్యవర్గ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పొదిలి చంటిబాబు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆకుల శ్రీనివాస కుమార్

ప్రకటన

మా క్లయింట్లను కృష్ణాజిల్లా విజయవాడ వాస్తవ్యులన్నూ అయిన 1) ఇమ్మడిశెట్టి చిన్న సుందరరావు గారి కుమారుడు వెంకట సురేష్ కుమార్, (2) సందిపాటి శివశంకరరావు గారి కుమారుడు పవన్ కుమార్ గార్ల సంజాయిషీ పొంది అందరికీసీ తెలియజేయునది.

తనుబుద్ది కన్నయ్యగారి కుమారుడు కనక వెంకట దుర్గాప్రసాద్ మరియు వారి భార్య లలిత గారలు వారి రాలుకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని మా క్లయింట్లకు విక్రయించుటకు ఖరారుపడి 27-5-2023వ తేదిన వారి నుండి సుమారు 1/3వ వంతు, అడ్వాన్సు విక్రయ ప్రతిఫలమును తీసుకునియుండిరి. రిజిస్ట్రేషన్ చేయుటకు 15 నెలలు గడువు కోరి యుండిరి. అయితే ప్రస్తుతము సదరు వారలు మా క్లయింట్లతో విక్రయ ఖరారు పడి వారి పేరున వ్రాయించి ఇచ్చిన విక్రయ ఖరారు అగ్రిమెంటును మరుగుపరచి షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లుగా మా క్లయింట్లకు తెలియవచ్చినది. షెడ్యూల్ ఆస్తికి ఎవరైన ఎటువంటి దస్తావేజులు సదరు వారల నుండి పొందిన అవి నిరుపయోగము అవునని సదరు దస్తావేజులు మా క్లయింట్లను ఎంతమాత్రం బైండు చేయజాలవని ఇందుమూలముగా అందరికీసీ తెలియబరచటమైనది.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా, లోగడ కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ కొత్తపేట, మున్సిపల్ వార్డు నెం. 4, రెవిన్యూ వార్డు నెం. 3, బ్లాకు నెం. 4, యన్.టి.యస్. నెం. 1243, అసెస్మెంటు నెం. 2324 మరియు 2325, న్యూ అసెస్మెంటు నెం. 25039 మరియు 25010, దబ్బిలా టోల్ అసెస్మెంటు నెం. 25040, ప్రస్తుత అసెస్మెంటు నెం. 1073009861, డోర్ నెం. 9-41-13ద్దు దాఖలా చ॥గ॥ 220.0లు స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు; **దక్షిణం:** యితరుల ఆస్తి; **పడమర:** యితరుల ఆస్తి; **ఉత్తరం:** యెన్నేటి వరహాలరావు గారి ఆస్తి. యీ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 220.0లు లేక చ॥మీ. 183-94ద్దు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, సదరు స్థలములో షాప్ గ్రౌండు, ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్లుగా నిర్మించబడిన ఆర్.సి.సి. డాబా యిల్లు.

ఇట్లు

సి.హెచ్. దామోదర రావు, శ్రీమతి సురేఖ, జె.వి. శ్రీనివాస్, సంటిపాటి విఠల్ కుమార్, వి.యస్.ఎల్. మాధుర్య న్యాయవాదులు, డో.నెం. 11-11-8, వట్టూరివారి వీధి, విజయవాడ-1 ✆ 9393999545